

www.vibharenews.com


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శుక్రవారం 04-11-2022 | సంపుటి : 04 | సంచిక : 66 | పేజీలు : 4 | వెల : రూ 3-00

## వైజాగ్ లో మోడీ షెడ్యూల్

విశాఖపట్టణం, నవంబర్ 3, ధానమంత్రి నరేంద్రమోదీ 11, 12 తేదీలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. మొత్తం ఏడు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. బహిరంగసభ కూడా ఉంటుంది. ఈ విషయాన్ని వైఎస్ఆర్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రకటించారు. ఈ నెల 12న ప్రధాని బహిరంగ సభ కోసం ఏయు ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ ను జిల్లా అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. బహిరంగ సభ, ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు పీఎంఓ ఖరారు చేయగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలు చేపడుతుందని ఆయన ప్రకటించారు. విశాఖలో ప్రధాని పర్యటన రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమం కాదని, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న కార్యక్రమమని అన్నారు. ప్రధాని 11న విశాఖకు చేరుకుంటారని, 12 వ తేదీ ఉదయం బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతారని అన్నారు. ప్రధాన మంత్రి విశాఖ విచ్చేయుచున్న సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఘనంగా స్వాగతం పలుకుతారని అన్నారు.



రైల్వేజోన్ పై మీడియా ప్రతినిదులు అడిగిన ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సూటిగా సమాధానం ఇవ్వలేదు. ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్న కార్యక్రమాల్లో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ, రాయపూర్- విశాఖపట్నం 6లేన్ల రహదారి, న్వెంట్ జంక్షన్- షీలానగర్ పోర్టు రోడ్డు అభివృద్ధి, విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరుద్దరణ, గెయిల్ కు సంబందించి శ్రీకాకుళం-అంగుల్ పైప్ లైన్ ఏర్పాటు, నరసన్నపేట- ఇచ్చాపురం రోడ్డు అభివృద్ధి, ఓఎన్ జీసీ యూ ఫీల్డ్ డెవలప్ మెంట్ ఇన్ ఈస్టర్న్ ఆఫ్ షోర్ కార్యక్రమాలు ఉన్నాయిరైల్వేజోన్ పై ఇప్పటికే రైల్వే మంత్రి స్పష్టమైన సమాచారం ఇచ్చారని చెప్పారు. శంకుస్థాపన లేదని విజయసాయిరెడ్డి పరోక్షంగా చెప్పినట్లయింది. ప్రధాని భద్రతా కారణాల దృష్ట్యా పర్యావరణానికి హానికల్గించకుండా చెట్లు నరకకుండా సమీప ప్రాంతానికి తరలించే ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రధాని పర్యటనకు సంబందించి పీఎంఓ కార్యాలయం నుంచి మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం వివరాలు త్వరలో అందనున్నాయని అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ తో పాటు యూనివర్సిటీ ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్ల కొరకు మరి కొన్ని క్రీడా స్థలాలు పరిశీలించించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా చర్చించారు. రైల్వే జోన్‌కు ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. అయితే అలాంటిదేమీ లేదని.. ఇప్పటికే ఖరారైన కార్యక్రమాల ద్వారా స్పష్టమయింది. రైల్వే స్టేషన్ అభివృద్ధికి శంకుస్థాపన ఉంది కానీ.. జోన్ ప్రస్తావన లేకపోవడంతో.. ఉత్తరాంధ్ర వాసులకు నిరాశే ఎదురు కానుంది.

## ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా కొమ్మినేని శ్రీనివాసరావు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కేబినెట్ హోదాతో నియమిస్తూ ప్రభుత్వం గురువారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా కొమ్మినేని రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## మరోసారి అస్వస్థతకు గురైన సీఎస్ సమీర్‌శర్మ.. ఆస్పత్రికి తరలింపు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సమీర్‌శర్మ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహిస్తుండగా ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయారు.వెంటనే గుర్తించి అప్రమత్తమైన అధికారులు సీఎస్‌ను 108వాహనంలో ఆసుపత్రికి తరలించారు. తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రిలో సీఎస్ సమీర్‌శర్మకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. సమీర్‌శర్మ ఇటీవలే హైదరాబాద్‌లో గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. కొద్ది రోజుల నుంచి విధుల్లో పాల్గొంటున్నారు. ఇవాళ ఉన్నట్టుండి అస్వస్థతకు గురయ్యారు. మణిపాల్ ఆసుపత్రికి ఉన్నతాధికారులు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.




## అనంతపురం దుర్ఘటన..



తాడేపల్లి: అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం దర్గాహొన్నూరులో విద్యుదాఘాతం ఘటనపై అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేశారు.అన్ని డిస్కంల పరిధిలో ఆడిట్ చేయాలని ఆదేశించారు. 2 వారాల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఇలాంటి సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో తక్షణమే గుర్తించాలన్నారు. సమగ్ర అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.కాగా, అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూరు వద్ద బుధవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, అధికారులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. దర్గా హొన్నూరు గ్రామానికి చెందిన కమ్మూరి సుబ్బన్న అనే రైతు ఊరికి సమీపంలోని తన పొలంలో ఆముదం పంట సాగు చేశాడు. పంట దిగుబడిని తీసేందుకు

### విద్యుత్ శాఖకు సీఎం జగన్ కీలక ఆదేశాలు

బుధవారం ఉదయం 8.30 గంటలకు సొంత ట్రాక్టరులో గ్రామానికే చెందిన 14 మంది కూలీలను తీసుకుని వెళ్లాడు. వీరిలో ఎనిమిది మంది మహిళలు.. ఆరుగురు పురుషులు ఉన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పని పూర్తయ్యింది. అదే సమయంలో వర్షం కూడా మొదలైంది. అయినా తిరుగు పయనమయ్యేందుకు సిద్ధమయ్యారు.కూలీలను ఎక్కించుకుని, ట్రాక్టర్‌ను రివర్స్ చేస్తుండగా.. పైనున్న 11 కేవీ విద్యుత్ తీగ షార్ట్‌సర్క్యూట్ కారణంగా తెగి ట్రాక్టరుపై పడింది. దీంతో వన్నక్క (52), రత్నమ్మ (40) అనే అత్తాకోడళ్లతో పాటు శంకరమ్మ (34), పార్వతి (48) అక్కడికక్కడే మృతి చెందారు. ముగ్గురు మహిళా, ఇద్దరు పురుష కూలీలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం కర్ణాటక రాష్ట్రం బళ్లారిలోని విజయనగర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)కు తరలించారు. వీరిలో సుంకమ్మ అనే మహిళా కూలీ పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు. ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న రైతు సుబ్బన్న, ఐదుగురు కూలీలు సురక్షితంగా బయటపడ్డారు.

## చల్లా భగీరథరెడ్డి పార్థీవదేహానికి సీఎం జగన్ నివాళులు

నంద్యాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లాలోని అవుకు చేరుకున్నారు. అనంతరం, ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి పార్థీవదేహానికి సీఎం వైఎస్ జగన్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చల్లా భగీరథరెడ్డి కుటుంబసభ్యులను సీఎం జగన్ పరామర్శించారు. కాగా, కాసేపట్లో ఎమ్మెల్సీ భగీరథరెడ్డి అంత్యక్రియలు జరుగనున్నాయి.నంద్యాల జిల్లా అవుకుకు చెందిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ చల్లా భగీరథ్‌రెడ్డి(46) గత కొంతకాలంగా న్యూమోనియాతో బాధపడుతున్నారు. ఈ మధ్యనే అయ్యప్పమాల ధరించిన ఆయన.. శబరిమల వెళ్లొచ్చిన అనంతరం అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయన కుటుంబ సభ్యులు.. భగీరథ రెడ్డిని హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. నాలుగు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు తుదిశ్వాస విడిచారు.



## మాజీమంత్రి, టిడిపి నేత అయ్యన్న పాత్రుడిఅరెస్ట్


### అర్థరాత్రి ఇంటికి వచ్చి బలవంతంగా తీసుకెళ్లిన పోలీసులు
### బట్టలు కూడా వేసుకోకుండా తండ్రీకొడుకుల అరెస్ట్
### పోలీసుల తీరుపై మండిపడ్డ భార్య పద్మావతి
### అయ్యన్నకు ఏమైనా ప్రభుత్వానిదే బాధ్యతని ఆరోపణ
### అయ్యన్న అరెస్ట్‌పై భగ్గుమన్న టిడిపి..నర్సీపట్నం బంద్‌కు పిలుపు



నర్సీపట్నం,నవంబర్3 : మాజీమంత్రి, టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు సహా, ఆయన తనయుడిని అరెస్ట్ చేశారు. నర్సీపట్నంలో అర్థరాత్రి 2 గంటల సమయంలో అయ్యన్న నివాసానికి వెళ్లిన పోలీసులు.. ఆయనకే నోటీసులిచ్చి అదుపులోకి తీసుకున్నారు. ఇంటిగోడ కూల్చివేత విషయంలో ఫోర్జరీ పత్రాలు సమర్పించారన్న అభియోగాలపై అయ్యన్నపాత్రుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. అయ్యన్న కుమారుడు చింతకాయల రాజేశ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మొదటి నిందితుడిగా అయ్యన్నపాత్రుడు ఉండగా.. రెండో నిందితుడిగా విజయ్, మూడో నిందితుడిగా రాజేష్ ఉన్నారు. ఏలూరు కోర్టులో వారిని ప్రవేశపెడుతామని చెప్పి తీసుకెళ్లారు. కానీ ఆయన్ను విశాఖ ప్రాంతీయ సీఐడీ కార్యాలయానికి తరలించారు. విచారణ అనంతరం ఏలూరు తీసుకెళ్తారా? లేక విశాఖలోనే కోర్టులో ప్రవేశపెడతారో పోలీసులు వెల్లడించలేదు. అయ్యన్నపాత్రుడి అరెస్టుపై ఆయన సతీమణి మండిపడ్డారు. అర్థరాత్రి దౌర్జన్యంగా అరెస్ట్ చేయడమేంటని నిలదీసారు. తాము ఎవరికేం అన్యాయం చేశామని ఇలా చేశారో అర్థంకావడం లేదంటూ ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం దుస్తులు మార్చుకొనివ్వకుండా తన భర్తను తోసుకుంటూ తీసుకువెళ్లారని చెప్పారు. కాళ్లకు చెప్పులు కూడా వేసుకొనివ్వలేదని.. 3 ఏళ్లుగా తమ కుటుంబాన్ని వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె వాపోయారు. కొంతమంది పోలీసులు మద్యం సేవించి వచ్చారని.. అయ్యన్నకు ప్రాణ హాని ఉందని ఆరోపించారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అయ్యన్య అరెస్ట్‌తో నర్సీపట్నంలో టీడీపీ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో నర్సీపట్నంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తితో పాటు పలువురు టీడీపీ నేతలు అయ్యన్న అరెస్ట్‌ను ఖండించారు. ఇరిగేషన్ కాలువపై ఇల్లు నిర్మాణం చేపట్టారని హైకోర్టుకు నకిలీ ధృవపత్రం సమర్పించారని ఆరోపణలపై సిఐడి పోలీసులు మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడును తనయుడు 25 కౌన్సిలర్ రాజేష్‌ను అరెస్ట్ చేశారు. అయ్యన్నపాత్రుడును, తనయుడు రాజేష్ ను అరెస్ట్ చేసిన పోలీసులు ఏలూరు తరలించారు. దీంతో అయ్యన్నపాత్రుడు నివాసానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేరుకున్నారు. రావణాపల్లి ఇరిగేషన్ కాలవ ఆక్రమించి, ఇంటి గోడ కూల్చివేత సమయంలో హైకోర్టుకు నకిలీ ధృవపత్రం సమర్పించారని ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు మేరకు సిఐడి పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. ముందస్తు సమాచారం లేకుండా తెల్లవారు జామున వారిని అరెస్ట్ చేయడంపై అయ్యన్న సతీమణి పద్మావతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అయ్యన్నపాత్రుడుకు ప్రాణహాని ఉందని, దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని ఆమె డిమాండ్ చేశారు. అయ్యన్న అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నర్సీపట్నం బంద్ ప్రకటించారు.

## అయ్యన్నఅరెస్ట్‌కు నిరసనగా టిడిపి ఆందోళన

### పలు జిల్లాల్లో ఆందోళనలు, రాస్తారోకోలు
### అయ్యన్న అరెస్ట్‌ను ఖండించిన టిడిపి నేతలు
### రాక్షసరాజ్యం నడిపిస్తున్నారని చంద్రబాబు మండిపాటు




విశాఖపట్టణం,నవంబర్3 : టీడీపీ నేత, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు, ఆయన కుమారుడు అరెస్టుతో నిరసనలతో ఏపి దద్దరిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు ఆందోళనకుదిగారు. నర్సీపట్నం బంద్‌కు టీడీపీ పిలుపిచ్చింది. ప్రధాన రహదారిపై టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయ్యన్నను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఎక్కడికక్కడ టీడీపీ కార్యకర్తలను అరెస్టు చేసారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ సీనియర్ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయ్యన్న పాత్రుడు అరెస్టు అనంతరం పరిణామాలపై చర్చించారు.అయ్యన్నపాత్రుడి అరెస్ట్‌ను టీడీపీ అధినేత చంద్రబాబు ఖండించారు. జగన్‌రెడ్డి నువ్వు ముఖ్యమంత్రివా.. రాక్షసుడివా, బీసీ నేత అయ్యన్న కుటుంబంపై ఎందుకంత కక్ష.. గోడలు దూకి.. తలుపులు పగలగొట్టి అరెస్టులా.. ఇప్పటికే అయ్యన్నపై 10కి పైగా కేసులు పెట్టారు.. నాడు ఇంటి నిర్మాణాలు కూల్చివేత మొదలు.. అయ్యన్న కుటుంబంపై అనేక కేసులు పెట్టి వేధిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. చింతకాయల విజయ్‌పై కేసు విషయంలో సీఐడీ విధానాలను కోర్టు తప్పుపట్టినా పోలీసుల తీరు మారలేదని, దొంగల్లా పోలీసులు ఇళ్ల మీద పడి అరెస్టులు చేసిన పరిస్థితులు రాష్ట్రంలో ఎప్పుడైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. అయ్యన్నపాత్రుడు అరెస్టుపై తెలుగు తమ్ముళు అగ్గి మీద గుగ్గిలమవు తున్నారు. నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ శ్రేణులు, రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు. ఇందులో భాగంగా గజపతినగరం నియోజకవర్గ పరిధిలో వీ.జీ నాయుడు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టుకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా, తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజక వర్గ ఇంచార్జ్‌లు, పార్టీ శ్రేణులు రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు రాష్ట్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ.. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో అనేక సంఘటనలు జరుగుతున్నాయని, బలహీన వర్గాలు బ్రతకడానికి కూడా ఈ ప్రభుత్వం అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అచ్చెన్నాయుడుని కూడా ఇలాగే అరెస్టు చేశారని, ఆయనకు కరోనా అంటించి పంపించిందన్నారు. కళా వెంకటరావు, పల్లా శ్రీనివాసరావు, సబ్బంహరి లాంటి వ్యక్తులను అరెస్టు చేయడమే కాకుండా వారి ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా నిరసనలు కూడా చేయలేని పరిస్థితి నెలకొందని అశోక్ గజపతి రాజు అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యన్న తన ఇంటికి సంబంధించి హైకోర్టుకు ఫోర్జరీ పత్రాలు పెట్టారనే వంక పెట్టి అరెస్టులు చేయడం దారుణమన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 04-11-2022

## అంతరిక్షంలో అగ్రగామే లక్ష్యం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరింత ముందుకు దూసుకుపోతోంది. ఎన్నో ఘన విజయాలను అందుకున్న ఇస్రో మరింత ప్రతిష్టాత్మక ప్రయోగాలకు సిద్ధమవుతుంది. 2035 నాటికి సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భారత్ యోచిస్తోంది. ఇందుకోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పరిశ్రమకు ఒక ప్రణాళికను కూడా అందించింది. వాస్తవానికి, ఇస్రో కక్ష్యలో భారీ పేలోడ్‌లను ఉంచే సామర్థ్యం గల రాకెట్‌ను తయారు చేయాలని పరిశ్రమకు ప్రతిపాదించింది. వారు ఇస్రోతో భాగస్వామిగా ఉండనున్నారు. ఇటువంటి రాకెట్లను నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికల్స్ (ఎన్‌జీఎల్‌వీ) అంటారు. ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ.. రాకెట్ రూపకల్పనపై అంతరిక్ష సంస్థ పనిచేస్తోందని.. దీని అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వాములు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ 'పీటీఏ లాంగ్వేజ్'తో మాట్లాడుతున్న సందర్భంగా సోమనాథ్ ఈ విషయాన్ని వెల్లడించారు. "అభివృద్ధి ప్రక్రియలో పరిశ్రమను తీసుకురావడమే మా ప్రయత్నం. మేము మొత్తం డబ్బు పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. మనందరి కోసం ఈ రాకెట్‌ను నిర్మించడానికి పరిశ్రమ పెట్టుబడి పెట్టాలని మేము కోరుకుంటున్నాము" అని అన్నారు. రాకెట్‌లో 10 టన్నుల పేలోడ్‌ను జియోస్టేషనరీ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీఓ)కి లేదా 20 టన్నుల పేలోడ్‌ను తక్కువ భూ కక్ష్యకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. 2035 నాటికి భారతదేశం తన అంతరిక్ష కేంద్రాన్ని నెలకొల్పాలని యోచిస్తున్నందున ఈ కొత్త రాకెట్ సహాయకరంగా ఉంటుందని మరో ఇస్రో అధికారి వెల్లడించారు. అదే సమయంలో లోతైన అంతరిక్ష యాత్రలు, మానవ సహిత అంతరిక్ష విమానాలు, కార్గో మిషన్లు, బహుళ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టవచ్చు. అతనికి ఒక కన్ను కూడా ఉంది. ఎన్జీఎల్వీ బల్క్ ప్రొడక్షన్ కోసం సరళమైన, బలమైన యంత్రంగా రూపొందించబడింది. ఇది అంతరిక్షంలో రవాణాను పొదుపుగా చేస్తుంది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్ (పిఎస్ఎల్వి) 1980 లలో అభివృద్ధి చేసిన సాంకేతికతపై ఆధారపడి ఉన్నాయని.. భవిష్యత్తులో రాకెట్లను ప్రయోగించడానికి ఉపయోగించలేమని సోమనాథ్ చెప్పారు. ఇస్రో ఒక సంవత్సరంలో ఎన్జీఎల్వీ లను రూపొందించాలని యోచిస్తోంది. 2030లో దాని మొదటి ప్రయోగంతో ఉత్పత్తి కోసం పరిశ్రమకు అందించబడుతుంది. ఎన్జీఎల్వీ మీథేన్, ద్రవ ఆక్సిజన్ లేదా కిరోసిన్, ద్రవ ఆక్సిజన్ ఉపయోగించి ఆకుపచ్చ ఇంధనంతో నడిచే మూడు-దశల రాకెట్ తయారు చేయనుంది. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఒక సమావేశంలో సోమనాథ్ చేసిన ప్రెజెంటేషన్ ప్రకారం.. ఎన్జీఎల్వీ పేలోడ్‌లను కిలోకు ₹1,900 పునర్వినియోగ రూపంలో .. కిలోకు ₹3000 విసర్జన రూపంలో తీసుకువెళుతుందిఅంతరిక్ష కేంద్రం అనేది అంతరిక్షంలోకి పంపబడే పెద్ద మానవ నిర్మిత వాహనం. ఇది అంతరిక్షంలో శాశ్వతంగా వ్యవస్థాపించబడింది. తద్వారా అక్కడికి వెళ్లే వ్యోమగాములు సౌకర్యంగా ఉంటారు. అక్కడ ఉన్న ఈ పెద్ద వ్యోమనౌకను వ్యోమగాముల నిలయం అని చెప్పవచ్చు. అది భూమి చుట్టూ తిరుగుతూనే ఉంటుంది. వ్యోమగాములు వెళ్లి ఇక్కడే ఉంటారు. భూమిపై చేయలేని పరిశోధనలన్నీ ఇక్కడే జరుగుతాయి. అంతరిక్ష కేంద్రాలు వాటి పరిమాణం, బరువుకు అనుగుణంగా అనేక భాగాలలో అంతరిక్షంలోకి పంపబడతాయి. అక్కడకు చేరుకున్న తర్వాత ఆ భాగాలు లేదా మాడ్యూల్స్ అన్నీ డాకింగ్ టెక్నాలజీతో ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి. ప్రస్తుతం అమెరికా-రష్యా, చైనాలకు ప్రపంచ వ్యాప్తంగా ఈ సౌకర్యం ఉంది. అమెరికా, రష్యా గత 24 సంవత్సరాలుగా భాగస్వామ్యంతో తమ స్టేషన్లను నడుపుతుండగా చైనా తన అంతరిక్ష కేంద్రం టియాంగాంగ్ సెంట్రల్ మాడ్యూల్‌ను 2021 సంవత్సరంలో ప్రారంభించింది. ఈ చర్యతో, చైనా తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడానికి చాలా దగ్గరగా వచ్చింది. టియాంగాంగ్ స్పేస్ స్టేషన్ పూర్తయిన వెంటనే, ప్రపంచంలో ప్రస్తుతం సొంత స్టేషన్‌ను కలిగి ఉన్న ఏకైక దేశంగా చైనా అవతరిస్తుంది. ఒకవైపు చైనా అంతరిక్ష కేంద్రం దాదాపుగా సిద్ధమైతే మరోవైపు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అమెరికా, రష్యాల మధ్య భాగస్వామ్యానికి ఎప్పుడైనా బ్రేక్ పడవచ్చని భావించారు. ఇప్పటికే రష్యా తన స్వంత ప్రత్యేక అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తుంది. ఇది 2024 నుండి 2 సంవత్సరాల తర్వాత ప్రారంభమవుతుంది. ఈ భాగస్వామ్యం విచ్ఛిన్నానికి ప్రధాన కారణం రష్యా-ఉక్రెయిన్ యుద్ధమేనని చెబుతున్నారు. నిజానికి రష్యా, ఉక్రెయిన్ మధ్య గత 8 నెలలుగా యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు పలకడం ఇరు దేశాల మధ్య దూరాన్ని తెస్తోంది. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఈ భాగస్వామ్యాన్ని 2030 నాటికి పొడిగించాలని కోరుకుంది. అయితే రష్యా తన కొత్త అంతరిక్ష కేంద్రం కోసం చాలా సంవత్సరాల క్రితమే సన్నాహాలు ప్రారంభించింది.

# ప్రశ్నించినందుకు ఎమ్మెల్యే దాడి యత్నం

కడప, నవంబర్ 3, వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యేలను, వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జులను ఇంటింటికి పంపి.. ప్రజలకు అందిన పథకాల గురించి ప్రచారం చేస్తోంది. అయితే కొన్ని చోట్ల అభివృద్ధి పనుల గురించి.. పథకాల గురించి నేతలకు ప్రశ్నలు ఎదురవుతున్నాయి. తమకు ఎలాంటి లబ్ది చేకూరకపోయినా.. చేసినట్లుగా పాంప్లెట్లు ఇస్తున్నారని.. అర్హులమైనా పథకాలు ఇవ్వడం లేదని కొంత మంది ఫిర్యాదులు చేస్తున్నారు. మరికొంత మంది అభివృద్ధి పనుల విషయంలో నిలదీస్తున్నారు. ఇలాంటి చోట్ల ఎక్కువ మంది ఎమ్మెల్యేలు సహహనం కోల్పోకుండా ప్రజలకు సమాధానం ఇస్తున్నారు. కానీ కొన్ని చోట్ల మాత్రం సహనం కోల్పోయి వివాదాస్పదవుతున్నారు. తాజాగా ఈ జాబితాలో కమలాపురం ఎమ్మెల్యే రవీంధ్రనాథ్ రెడ్డి చేరారు. గడప గడపకూ కార్యక్రమాన్ని ప్రతీ రోజూ నిర్వహిస్తున్న కమలాపురం ఎమ్మెల్యేకమలాపురం నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన సాయం గురించి చెప్పి ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి.. విన్ పల్లె మండలం అందెల గ్రామంలోనూ ఇలాంటి కార్యక్రమం చేపట్టారు. ఆయన గ్రామంలోకి వెళ్లిన సమయంలో గ్రామస్తులు ఒక్క సారిగా చుట్టుముట్టారు. గ్రామ సమస్యలు గురించి వివరించారు. కొంత మంది సమస్యలుచెబుతున్న సమయంలోనే.. మరో వ్యక్తి తన సమస్యను చెప్పడానికి ప్రయత్నించాడు. ఒకటి , రెండు సార్లు ఎమ్మెల్యే ఆగమని చెప్పినా ఆయన వినపించుకోలేదు. దీంతో సహనం కోల్పోయిన రవీంద్రనాథ్ రెడ్డి ఆయనపై గట్టి అరిచి.. చేత్తో ఒక్క దెబ్బ వేశారు. దీంతో ఆ వ్యక్తి సైలెంట్ అయ్యారు. తర్వాత రవీంద్రనాథ్ రెడ్డి అందరితో మాట్లాడి వెళ్లిపోయారు. అయితే గ్రామస్తుడ్ని .. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి చేయి చేసుకుంటున్న వీడియోను ఓ వ్యక్తి మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించాడు. దాన్న ఇతరులకు షేర్ చేయడంతో.. ఆ వీడియో వైరల్‌గా మారింది. సోషల్ మీడియాలో కడప జిల్లాలో వైరల్‌గా మారడంతో రవీంద్రనాథ్ రెడ్డి వ్యవహారంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన దురుసుగా ప్రవర్తించారని..

అధికారం ఉందనే అహంకారంతో ప్రజలపై దాడులకు పాల్పడుతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అందెల గ్రామస్తులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలన్న డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ అంశంపై ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఇంత వరకూ అధికారికంగా స్పందించలేదు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి .. ముఖ్యమంత్రి జగన్‌కు సొంత మేనమామ. కడప మేయర్‌గా పని చేసిన ఆయన రెండు సార్లు కమలాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన తీరుపై నియోజకవర్గంలో పలు రకాల విమర్శలు వినిపిస్తూ ఉంటాయి. తమ పార్టీ వారు తప్ప ఇతరులతో ఆయన దురుసుగా వ్యవహరిస్తూంటారని చెబుతూంటారు. తాజాగా ఈ వీడియో వైరల్ కావడంతో.. మరోసారి ఆయనపై విమర్శలకు అవకాశం ఏర్పడింది.

# కోనసీమలో కాయ్ రాజా కాయ్

అమలాపురం, నవంబర్ 3, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట టౌన్ కేంద్రంగా గతకొన్ని రోజులుగా క్రికెట్ బెట్టింగ్ ముఠా తమ కార్యకలాపాలను సాగిస్తోంది. ప్రస్తుతం జరుగుతోన్న టీ20 వరల్డ్ కప్ తో పాటు ఇతర క్రికెట్ మ్యాచ్లకు సంబంధించి భారీ బెట్టింగ్ లు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మండపేటలో మంగళవారం ఉదయం క్రికెట్ బెట్టింగ్ ముఠాకు చెందిన కీలక బుకీలు పోలీసులకు పట్టుబడ్డారు. అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి ఈ దందా సాగిస్తున్నారు. గతంలో బుకీలుగా వ్యవహరించి పలు కేసుల్లో ఉన్నవారే ఈ ముఠా వెనుక కథ నడిపిస్తున్నారని సమాచారం. వేరే కేసుకు సంబంధించి నిందితుడు మండపేట-ఆలమూరు రోడ్డులోని ఓ వైఎస్ఆర్సీపీ నేతకు చెందిన హోటల్లో ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు సోదాలు జరుపుతుండగా టౌన్ ఎస్ఐ మద్దాల అశోక్ కు ఇద్దరు వ్యక్తుల కదలికపై అనుమానం వచ్చింది. దీంతో మరింత లోతుగా ఆయన విచారణ చేపట్టారు. ఓ గదిలో కంప్యూటర్ ను అమర్చి ల్యాప్ ట్యాప్, సెల్ ఫోన్ ఇతర ఆధునిక పరికరాలు అమర్చి ఉండటాన్ని గమనించారు. దీంతో కూపీ లాగితే డొంక కదిలింది. బెట్టింగ్ నిర్వహణకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు ఈ ముఠా. అనపర్తి మండలం రాయవరానికి చెందిన తేతాడ కృష్ణ, కర్రి రమాకాంత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడినుండి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, పశ్చిమ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు లలో బెట్టింగ్ లు నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది.. జిల్లాలవారి బుకీలు ఏజెంట్లు బెట్టింగ్ కు పాల్పడే వారి నెంబర్లతో సహా కీలక ఆధారాలు పోలీసుల చేతిలో ఉన్నట్లు నిఘావర్గాలు చెబుతున్నాయి. గతంలో కొన్ని నేరాలకు సంబంధించి ఈ బుకీల ముఠాకు సంబంధాలున్నట్లు తెలిసింది. ఈ ముఠా వెనుక రాజకీయ నేతలు ఉండడంతో కేసు నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్థాన్, నెదర్లాండ్స్ పై వరుస మ్యాచుల్లో గెలిచిన భారత్ గత మ్యాచులో దక్షిణాఫ్రికా చేతిలో ఓడింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న టీమిండియా సెమీస్ వైపు అడుగులు వేస్తో?ంది. మరోవైపు పసికూనలు నెదర్లాండ్స్, జింబాబ్వేలపై గెలిచిన షకిబ్ అల్ హసన్ సేన భారత్ ను ఓడించాలనే పట్టుదలతో ఉంది. ఈ మ్యాచుకు వర్షం ముప్పు ఉంది.

దీంతో మ్యాచ్ ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. గత మ్యాచులో వెన్ను నొప్పితో మైదానాన్ని వీడిన దినేశ్ కార్తీక్ స్థానంలో పంత్ ఆడే అవకాశముంది. ఒకవేళ కార్తీక్ ఆడినా దీపక్ హుడా స్థానంలో అయినా పంత్ ను జట్టులో తీసుకునే అవకాశాలు చాలా ఉన్నాయి. లెఫ్ట్ హ్యాండర్ అయిన పంత్ జట్టులో ఉంటే బ్యాటింగ్ లో వైవిధ్యం వస్తుంది. టీ20 ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్ నుంచి మన ఫాస్ట్ బౌలర్లు షమీ, భువనేశ్వర్, అర్షదీప్ సింగ్ నిలకడగా రాణిస్తున్నారు. అర్ష్ దీప్ ఆరంభంలోనే వికెట్లు పడగొడుతూ మంచి ఆరంభాలను అందిస్తున్నాడు. భువీ ఎక్కువ వికెట్లు తీయకపోయినా చాలా పొదుపుగా బౌలింగ్ చేస్తున్నాడు. షమీ కూడా మధ్య, చివరి ఓవర్లలో ఆకట్టుకుంటున్నాడు. అయితే అశ్విన్ మాత్రం ఇప్పటివరకు తన మెరుపులను చూపించలేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచులో సాధారణ బౌలింగ్ తో తన 4 ఓవర్ల కోటాలో 40 కి పైగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ మ్యాచులో అతనికి బదులు చాహల్ ను ఆడిస్తారేమో చూడాలి.

# విశాఖ రాజధాని అడుగులు...



## వైసీపీ స్ట్రాటజీ అదేనా

విజయవాడ, నవంబర్ 3,ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు మాత్రమే కాదు మొత్తం సమాజానికి రాజధాని అంశం ప్రధానమైపోయింది. అధికార వైఎస్ఆర్‌సీపీ తాము మూడు రాజధానుల విధానానికి కట్టుబడి ఉన్నామని చెబుతోంది. ఇతర పార్టీలు, ప్రజాసంఘాలు అన్నీ తమ మద్దతు అమరావతికేనని చెబుతున్నాయి. చట్టం, రాజ్యాంగం కూడా అమరావతికే మద్దతుగా నిలిచింది. అయితే కొత్తగా ఏపీ సీఎం జగన్ .. ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి పాలన చేస్తే అదే రాజధాని అని... ఆ విషయాన్ని ఇతరులు నిర్ణయించలేరని చెబుతున్నారు. అదే సమయంలో ఏపీ కేబినెట్‌లో మరో సీనియర్ మంత్రి ధర్మాన.. మూడు రాజధానులు కాదు.. విశాఖ ఒక్కటే రాజధాని అంటున్నారు. ముఖ్యమంత్రి మూడు రాజధానులంటే.. ధర్మాన ఒక్కటే అంటున్నారు. ఆ పార్టీ విధానంలో గందరగోళం ఉందా ? లేక వ్యూహాత్మకంగానే చెబుతున్నారా?ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి పరిపాలిస్తే అదే రాజధాని.. రాజ్యాంగంలో రాజధాని అనే పదం లేదని ఓ సందర్భంలో సీఎం జగన్ అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. ఇప్పుడు మరోసారి కొన్ని మీడియా సంస్థలకు ఇస్తున్న ఇంటర్వ్యూల్లో అదే చెబుతున్నారు. సీఎం ఎక్కడి నుంచి పరిపాలన చేయాలని.. ఎవరెవరో ఎలా నిర్ణయిస్తారు ? ఎక్కడి నుంచి పరిపాలన చేయాలనేది సీఎం ఇష్టం. సీఎం ఎక్కడ ఉంటే.. మంత్రివర్గం అక్కడ ఉంటుంది. మంత్రి వర్గం ఎక్కడ ఉంటే.. సచివాలయం అక్కడ ఉంటుంది ! అని జగన్ స్పష్టంగా చెబుతున్నారు. మూడు రాజధానులు అనేది తమ విధానమని.. ఆ అంశం నుంచి వెనక్కి వెళ్లే ప్రశ్నే లేదని చెబుతున్నారు. జగన్ ప్రకటనతో.. కోర్టు తీర్పులు ఎలా ఉన్నా.. సీఎం జగన్ మాత్రం తనంతట తానుగా విశాఖకు వెళ్లి అక్కడే క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసుకుని పాలన సాగించేందుకు సిద్ధమయ్యారని పలు మీడియా సంస్థలకు ఇస్తున్న ఇంటర్వ్యూల్లో చేస్తున్న వ్యాఖ్యల ద్వారా అర్థమవుతోందని విశ్లేషకులు అంటున్నారు. మూడు రాజధానుల పేరుతో అభివృద్ధి చేస్తామని సీఎం జగన్ చెబుతున్నారు. కర్నూలుకు న్యాయరాజధాని అని చెబుతున్నారు. అయితే ఉత్తరాంధ్రలో మాత్రం మంత్రి ధర్మాన ప్రసాదరావు ఒకే రాజధాని వాదన వినిపించడం ప్రారంభించారు. ఒకే రాజధాని.. అది విశాఖ మాత్రమే అంటున్నారు. కర్నూలు నుంచి న్యాయవ్యవహారాలు.. అమరావతి నుంచి శాసన వ్యవహారాలు చక్క బెడతామని.. అంతే కానీ అవి రాజధానులు కాదంటున్నారు. వీటికి ఉదాహరణకు ఒడిషా గురించి చెబుతున్నారు. ఒరిస్సా రాజధాని భువనేశ్వర్ అయితే కటక్‌లో హైకోర్టు ఉందని ధర్మాన గుర్తు చేశారు. అలాగే దేశంలో ఎనిమిది రాష్ట్రాల్లో హైకోర్టు ఓ చోట? రాజధాని మరో చోట ఉన్నాయని అంత మాత్రాన వాటిని రాజధానులని పిలవడం లేదని పరోక్షంగా గుర్తు చేశారు. ధర్మాన వ్యాఖ్యలపై వైఎస్ఆర్‌సీపీ నేతల నుంచి ఎలాంటి స్పందన వ్యక్తం కావడం లేదు. కర్నూలులో హైకోర్టును పెట్టవచ్చు కానీ దాన్ని రాజధానిగా పిలువలేమని ధర్మాన చెబుతున్నారు. అలాగే అసెంబ్లీ ఉన్నంత మాత్రాన అమరావతి రాజధాని కాదని ఆయన అంటున్నారు. సాంకేతికంగా ధర్మాన చెప్పింది నిజమేనని నిపుణులు అంటున్నారు. హైకోర్టు పెట్టినంత మాత్రాన అది న్యాయరాజధాని కాబోదని.. అసలు అలాంటి పదవి వాడుకకు తప్ప.. చట్టాల్లో కానీ.. మరో చోట కానీ ఉండదంటున్నారు. శాసన రాజధాని విషయంలోనూ అంతే. సాధారణంగా పాలన ఎక్కడి నుంచి జరిగితే..దాన్నే రాజధానిగా గుర్తిస్తారు. ధర్మాన చెప్పినట్లుగా కటక్‌లో హైకోర్టు ఉంది.. కానీ రాజధానిగా పేర్కొనడం లేదు. కానీ రాజధాని భువనేశ్వర్‌కు .. కటక్‌కు మధ్య గ్యాప్ ఇరవై ఐదు కిలోమీటర్లు మాత్రమే. అంటే ఓ రకంగా ఆ రెండు జంట నగరాలన్నమాట. నిజానికి హైకోర్టు ఫలానా చోట పెట్టాలని చట్టాలు చేస్తే చల్లవు హైకోర్టు ఎలా ఏర్పాటు చేయాలన్నదానిపైఓ ప్రక్రియ ఉంటుంది. అది న్యాయవ్యవస్థతో ముడిపడి ఉంటుంది. చట్టం చేసి హైకోర్టును మార్చేస్తే సాధ్యం కాదు. ఓ వైపు అమరావతి నుంచి పరిపాలన చేస్తూ.. అభివృద్ధి పేరుతో మూడు రాజధానుల నినాదం చేస్తున్నారు. గతంలో ప్రత్యేకహోదా వస్తే ప్రతీ జిల్లా హైదరాబాద్ అవుతుందని చెప్పిన తరహాలోనే ఇప్పుడు మూడు రాజధానులు చేస్తే అంతా అభివృద్ధి అవుతుందంటున్నారు. అయితే ప్రత్యేకహోదా కు కానీ.. మూడు రాజధానులతో కానీ అభివృద్ధికి సంబంధం లేదని.. పెట్టుబడులు తీసుకు వచ్చి.. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రజల్లోనూ ఈ అంశంపై చర్చ జరుగుతోంది. అందుకే వైఎస్ఆర్‌సీపీ గందరగోళంలో పడిందేమో అన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ప్రారంభమయింది.

## నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

శ్రీరాంపూర్ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుణక్క నగర్ లో పోలీసులు గురువారం ఉదయం ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. మంచిర్యాల ఇన్చార్జి డిసిపి అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఇళ్లల్లో సోదాలు చేశారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు సరిగా లేని 67 మోటార్ సైకిల్స్, 3 ఆటోలు, 1 టాటా మ్యాజిక్ ను సీజ్ చేశారు. అనంతరం ఇంచార్జ్ డీసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం, ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని పేర్కొన్నారు. అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడవద్దని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ జి. నరేందర్, సీఐ బి. రాజు, ఎస్ఐ మానస, సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలకు భరత్ దూరమైనట్టేనా

విశాఖపట్టణం, నవంబర్ 3, ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీలో కీలకమైన నేత కుటుంబం రాజకీయాలకు దూరం అవుతుందా? టీడీపీలో ఉంటే తమ కుటుంబం ఇక ఎదగలేదని భావించి రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టదలచుకుందా? అంటే అవుననే అనిపిస్తుంది. తెలుగుదేశం పార్టీలో నందమూరి, నారా కుటుంబ సభ్యులు అతి తక్కువ మందే ఉంటారు. బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా ఉండగా, నారా లోకేష్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. చంద్రబాబు సరే సరి. ఇక మరో దగ్గర బంధువు, బాలయ్య బాబు అల్లుడు శ్రీభరత్ రాజకీయాల్లో క్రియాశీలకంగా మారాలనుకున్నారు. తన తాత వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలనుకున్నారు. కానీ కాలం కలసి రావడం లేదు. బాలయ్య బాబు సిఫార్సుతో గత ఎన్నికల్లో టిక్కెట్ వచ్చినా గెలవలేకపోయారు. ఉత్తరాంధ్రలో ఒకప్పుడు ఎంవీవీఎస్ మూర్తి అంటే టాప్ లీడర్. ఆయన పార్టీకి అన్నీ తానే అయి వెనకుండి నడిపేవారు. ఒకరకంగా ఉత్తరాంధ్ర టీడీపీని మూర్తి శాసించేవారు. ఆయన మరణం తర్వాత మనవడు శ్రీభరత్ రాజకీయ వారసత్వాన్ని అందుకోవాలనుకున్నారు. ఎటూ బాలకృష్ణ అల్లుడు కావడం కలసి వచ్చింది. లోకేష్ కో బ్రదర్ కావడంతో ఇంకా పట్టు చిక్కుతుందని భావించారు. 2019 ఎన్నికల్లో ఆయన విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 4, 400 ఓట్లతోనే ఓడి పోయారు. విశాఖ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో టీడీపీ గెలిచినా ఆయన మాత్రం గెలవలేకపోయారు. టీడీపీ నేతలు కొందరు తనకు పని చేయలేదని అధినాయకత్వానికి ఫిర్యాదు చేశారు అయినా వారిపై పార్టీ హైకమాండ్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో శ్రీభరత్ అసంతృప్తితో ఉన్నారని తెలిసింది. ఆయన గీతం విద్యాసంస్థల పర్యవేక్షణకే పరిమితమయ్యారు. విశాఖ రాజకీయాలను పట్టించుకోవడం లేదు. అసలు పార్టీలో ఉన్నారా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. మరొక విషయం ఏంటంటే వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారా? లేదా? అన్నది కూడా సందేహంగానే కనిపిస్తుంది. ఎందుకంటే గత ఎన్నికల్లో జరిగిన అవమానం, పార్టీలో నేతలు తనకు చేసిన అన్యాయాన్ని శ్రీభరత్ మర్చిపోలేకపోతున్నారని చెబుతున్నారట. ఒకవేళ యాక్టివ్ అయినప్పటికీ వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ వస్తుందన్న నమ్మకమూ శ్రీభరత్ కు లేదు. ఇందుకు కారణం వచ్చే ఎన్నికల్లో టీడీపీ పొత్తులతో వెళ్లడానికి సిద్ధమవ్వడమే.

# మన్యం అందాలు

విశాఖపట్టణం, నవంబర్ 3,విశాఖ మన్యం అంటేనే ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. అందులోనూ శీతాకాలం మొదలవుతూనే అక్కడ ఏర్పడే ప్రకృతి దృశ్యాలను చూడడం ఒక లైఫ్ టైమ్ ఎక్స్ పీరియన్స్ అంటుంటారు టూరిస్టులు. సహజంగా పచ్చని పైర్లతో కళకళలాడే కోనసీమ ప్రాంతం అంతా మంచు దుప్పటి కప్పుకుంది. లేలేత సూర్య కిరణాలు మంచు తెరలను చీల్చుకుంటూ వస్తున్న దృశ్యాలు పర్యాటకుల మదిని పలకింపజేస్తున్నాయి. ఉదయాన్నే అకాశానికేసి చూసిన వారి మనసుకు ఆహ్లాదాన్ని కల్గిస్తున్నాయి. ముఖ్యంగా అరకు, పాడేరు సమీపంలోని వంజంగి కొండల వద్ద ఉదయాన్నే ఏర్పడే తెల్లటి మబ్బుల సముదాయాన్ని చూడడానికి రెండు కళ్ళూ చాలవు. ఎముకలు కొరికే చలిలో కూడా పర్యాటకులు ప్రకృతి అందాలను కళ్లారా చూసేందుకు తహతహలాడుతున్నారు. సాధారణంగా డిసెంబర్ మొదటి వారంలో ఏర్పడాల్సిన ఈ మబ్బుల.. నెల ముందుగానే కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వల్లే వాతావరణం చల్లబడి నవంబర్ మొదటి వారంలోనే ప్రకృతి ప్రేమికులను ఆహ్వానిస్తున్నాయి. ఇక మన్యంలోని కొండల మీద ఏర్పడే మంచు తెరలను చూడడానికి ఒక జన్మ సరిపోదని అక్కడికి వెళ్లి వచ్చిన ప్రజల చెబుతున్నారు. ఈ అందాలను చూడడానికి తెల్లవారుజామున 5 గంటలకే వంజంగి చేరుకుంటున్నారు టూరిస్టులు. కొండల పైన నిలబడి చూస్తుంటే.. చేతికందే తెల్లటి దుప్పటి లాంటి మేఘాలు, మంచు తెరలను చీల్చుకుంటూ వచ్చే సూర్యుడి కిరణాలు విశాఖ మన్యాన్ని భూతల స్వర్గంలా మార్చేస్తున్నాయి. మరెందుకు ఆలస్యం.. మీరూ ఈ వింటర్ లో వైజాగ్ మన్యం లోని వంజంగి కి ఓ రౌండ్ వేసెయ్యండి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెల్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో మంచు దట్టంగా కురుస్తోంది. మైదాన ప్రాంతమంతా మన్యాన్ని తలపిస్తుంది. తెల్లవారు జామున 9 గంటల వరకూ మంచు దుప్పటి వీడలేదు. బీమ్ లైట్ల వెలుగులో వాహనాల రాకపోకలు సాగాయి. మండలంలో పలు గ్రామాల్లో పొగ మంచు భారీగా పడింది. ఉదయం 10 గంటల అయినా సరే చల్లని గాలులు వీస్తున్నాయి. తెల్లవారు జామున 5 గంటల నుండి దట్టమైన పొగ మంచు కురుస్తూ తొమిది గంటలు అయినా సరే మంచు తగ్గడం లేదు. మంచు అందాలను ప్రకతి ప్రేమికులు ఆస్వాదిస్తున్నారు. మండలంలో తదితర ప్రాంతాల్లో మంచు అందాలు కనువిందు చేశాయి.

# గుడివాడలో రావికే టిక్కెట్టు

విజయవాడ, నవంబర్ 3,గుడివాడ తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి కొడాలి నాని కోవర్టులున్నారని నియోజకవర్గ ఇన్ ఛార్జి రావి వెంకటేశ్వరరావు ఆరోపించారు. గుడివాడ నియోజకవర్గానికి టీడీపీ తరఫున కొత్త అభ్యర్థి రాబోతున్నారంటూ కొంతమంది రాజకీయ బ్రోకర్లు కొద్దిరోజుల క్రితం నుంచి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గుడివాడలో పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, ఇటువంటి ప్రచారాలద్వారా తెలుగుదేశంను బలహీనపరచాలనేదే వారి ఉద్దేశమన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కొంతమంది కొన్ని పేర్లు ప్రస్తావిస్తుండటాన్ని తప్పుబట్టారు. 20 సంవత్సరాలుగా గుడివాడలో ఇదే జరుగుతోందని, ఇన్నాళ్లుగా పార్టీని చెడగొట్టింది చాలని, ఇదే విషయాన్ని అధిష్టానం దగ్గర కూడా చెప్పానన్నారు. పార్టీకి నష్టం చేసేవారెవరినైనా దూరం పెడతామన్నారని చెప్పారు. కొత్తగా ఇన్ ఛార్జి వస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు నమ్మొద్దని వెంకటేశ్వరరావు సూచించారు. గుడివాడలో తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ బలంగా ఉందంటే కార్యకర్తలవల్లేనన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన భరోసాతోనే తాను ముందుకు వెళుతున్నానని, నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు చేస్తున్నానని చెప్పారు. 2024లో గుడివాడ నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున తానే బరిలోకి దిగబోతున్నానని ప్రకటించారు. అందరి సహకారం, అండతో కచ్చితంగా విజయం సాధిస్తాననే ధీమాను వ్యక్తం చేశారు. ఇప్పటికే పార్టీలోని కోవర్టులు కొందరు అర్థరహితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. గుడివాడ నియోజకవర్గానికి మాజీ మంత్రి పేరును పరిశీలిస్తున్నారంటూ కొద్దిరోజుల క్రితం ప్రచారం జరిగింది. అయితే అవన్నీ ఊహాగానాలేనని, అటువంటిదేమీ లేదని అధిష్టానం కూడా స్పష్టత ఇచ్చింది. దీనిపై రావి వెంకటేశ్వరరావు చంద్రబాబును కలిశారు. తాజాగా ఈ విషయంపైనే రావి మరోసారి స్పష్టత ఇచ్చారు.

# కాపు కాసేదెవరు

విజయవాడ, నవంబర్ 3, ఏపీలో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలను కూడగట్టే పనిలో ఉన్న పవన్ కళ్యాణ్ కు ఇప్పుడు కొత్త చిక్కు వచ్చి పడింది. తాజాగా వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు కక్కే క్రమంలో ఆయన చేసిన ఓ వ్యాఖ్య ఇప్పుడు టీడీపీతో జనసేన పొత్తు ప్రయత్నాలకు ఇబ్బందికరంగా మారుతోంది. ఈ విషయాన్నిత్వరగానే గ్రహించిన వైసీపీ మంత్రులు అదే అస్త్రంతో పవన్ పై దాడికి దిగుతున్నారు. దీనికి సమాధానం ఎంత త్వరగా వెతుక్కుంటారనే దానిపై టీడీపీ-జనసేన పొత్తు ఆధారపడే అవకాశాలున్నాయి. టీడీపీ-జనసేన పొత్తు ప్రయత్నాలు ఏపీలో టీడీపీ-జనసేన మధ్య మరోసారి పొత్తు పొడిచేందుకు సర్వం సిద్ధమవుతోంది.ఇప్పటికే విశాఖ ఘటన తర్వాత పవన్ కళ్యాణ్ తో భేటీ అయిన చంద్రబాబు ఆయనకు సంఘీభావం ప్రకటించడమే కాకుండా విపక్షాలు ఉమ్మడిగా పోరాడాల్సిన అవసరాన్ని సైతం గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ-జనసేన పొత్తు ఖాయమనే అంచనాల్లోకి ఇరు పార్టీలతో పాటు అధికార వైసీపీ నేతలు కూడా వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే కాపు సమీకరణాలు తెరపైకి వచ్చేస్తున్నాయి. వీటిని వాడుకుంటూ ఇరుపార్టీల మధ్య పొత్తుకు బ్రేక్ వేసే ప్రయత్నాలు కూడా ఊపందుకుంటున్నాయి.ఓవైపు టీడీపీ-జనసేన పొత్తు ఖాయమని మాకు ఎప్పుడో తెలుసంటున్న వైసీపీ మంత్రులు.. మరోవైపు కాపు సమీకరణాల్ని తెరపైకి తెచ్చి ఈ కూటమిని ఇబ్బందుల్లోకి నెట్టే ప్రయత్నాలు మొదలుపెట్టేశారు. ఇందుకోసం ఎప్పుడో ముగిసిపోయిన విషయాలతో పాటు కొత్త విషయాల్ని సైతం తెరపైకి తెస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ కచ్చితంగా వీటిపై స్పందించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని గ్రహిస్తున్న పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయిలో జనసేనలోని కాపు నేతల్ని యాక్టివ్ చేస్తున్నారు.తాజాగా వైసీపీ కాపు మంత్రుల భేటీ తర్వాత ఈ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.పవన్ అస్త్రంతోనే ఎదురుదాడి ఆ మధ్య మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో కార్యకర్తలతో భేటీలో పవన్ కళ్యాణ్ వైసీపీ కాపు మంత్రులపై బూతులతో రెచ్చిపోయారు. అదే సమయంలో రంగాను కాపాడుకోలేకపోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు.తద్వారా కాపుల్ని ఏకం చేసేందుకు పవన్ ఓ రాయి విసిరారు. కానీ దాని వల్ల కాపుల్లో ఐక్యత ఏమేరకు పెరిగిందో తెలియదు కానీ వైసీపీ మాత్రం దాన్ని ఒడిసి పట్టేసుకుంది. ఇప్పుడు అదే రాయితో పవన్ ను కొట్టేందుకు సిద్ధమవుతోంది. రంగా హత్యపై పవన్ కళ్యాణ్ మొసలి కన్నీరు కారుస్తున్నారని, రంగాపై అంత ప్రేమ ఉంటే ఆయన్ను హత్య చేసిన పార్టీతో పొత్తుకు ఎలా సిద్ధమవుతున్నారంటూ వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. దీంతో పవన్ ఆత్మరక్షణలో పడుతున్నారు. అయితే గతంలో వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలోకి చేరే క్రమంలో వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధా ఓ క్లారిటీ ఇచ్చారు. టీడీపీలో ఎవరో కొందరు చేసిన తప్పుకు అందరినీ బాధ్యుల్ని చేయలేమంటూ కొత్త లాజిక్ తెరపైకి తెచ్చారు. తద్వారా తన తండ్రిని హత్య చేసిన పార్టీలోకి ఆయన చేరికను అలా సమర్థించుకున్నారు. కానీ ఇప్పుడు జనసేన-టీడీపీ మధ్య పొత్తు కుదురుతున్న నేపథ్యంలో వైసీపీ ఇదే అంశాన్ని ప్రశ్నిస్తోంది. దీంతో ప్రస్తుతం టీడీపీలో ఉంటూ జనసేనతో పొత్తును బలంగా కోరుకుంటున్న రాధా ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ ఓసారి రాధా దీనిపై స్పందిస్తే మాత్రం వైసీపీ కచ్చితంగా ఆత్మరక్షణలో పడక తప్పదు.

# అందరికీ విద్య, ఉపాధి కల్పన కోసం పోరాటాలు



కడప నవంబర్ 03: అందరికీ విద్య,అందరికీ ఉపాధి కోసం 42 సంవత్సరాల యువజనోద్యమాల చరిత్ర కలిగిన డివైఎఫ్ఐఎ ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకుని రామకృష్ణ నగర,ఐటీఐ సర్కిల్ లో నగర కార్యదర్శి డి. ఎం.ఓబులేసు జెండావిష్కరణ చేశారు ఈ సందర్భంగా డి. ఎం.ఓబులేసు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద యువజన సంఘం డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివైఎఫ్ఐ 42 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు భగత్ సింగ్ దేశభక్తి, ఆదర్శాలను కొనసాగిస్తాం అన్నారు నవంబరు 3, 1980న లూథియానాలో దేశ యువజనుల సమస్యలపై,ఉపాధి అవకాశాల కల్పనే

### ఘనంగా డివైఎఫ్ఐ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
### నగర కార్యదర్శి డిఎం ఓబులేసు

లక్ష్యం గా డివైఎఫ్ఐ ఏర్పడిందన్నారుభగత్ సింగ్ విప్లవాత్మక జాతీయవాదం లౌకిక సామ్యవాద,దోపిడీ, అసమానతలు లేని కుల వివక్ష లేని మైనారిటీలకు పూర్తి పౌరుల హక్కులు రక్షణ కోసం భగత్ సింగ్, సుఖ్ దేవ్ రాజ్ గురు స్ఫూర్తితో పోరాడుతామన్నారుభారతదేశాన్ని నిజమైన 'సామాన్యు ల రిపబ్లిక్'గా నిర్మించే మార్గంలో, నేడు, హిందూత్వ శక్తుల నుండి అతిపెద్ద అడ్డంకి వస్తుంది. హిందుత్వ భావజాలం యొక్క అనుచరులు నిజమైన భారత దేశం ప్రత్యేకంగా ఒక నిర్దిష్ట మత-సాంస్కృతిక సంస్థ ద్వారా ఏర్పడిందని నమ్ముతారు, దానిని వారు 'హిందూ' అని పిలుస్తారు. భారత దేశం ఈ పిచ్చి భావన ఆధారంగా, వారు మైనారిటీలను తృణీకరించడానికి మెజారిటీ సమాజాన్ని నిరంతరం ప్రేరేపిస్తారు. వారు నిర్ణీత వ్యవధిలో మైనారిటీలపై హంతక హింసను విప్పే క్రిమినల్ మిలీషియాలను సమీకరించారు.ఆర్ఎస్ఎస్ ద్వేషపూరిత రాజకీయాలను ఎదిరించే ధైర్యం చేసిన వారిని బెదిరించడం, దాడులు చేయడం, జైలులో పెట్టడం వంటివి చేస్తున్నారు. ప్రభుత్వం పోలీసు యంత్రాంగం సహకారంతో భారతదేశంలోని వివిధ ప్రాంతాలలోని విశ్వవిద్యాల యాలలో హింస ఈ ప్రతిచర్య దాడిలో భాగమే. నకిలీ జాతీయవాదులు నిజమైన దేశభక్తులపై దాడి చేయడం 'జాతీయ వ్యతిరేకులు' అని ముద్రవేయడం మన కాలంలోని క్రూరమైన ఈ బూటకపు జాతీయ వక్రబుద్ధిని, ఈ హింస ద్వేష రాజకీయాలను మనం మన శక్తితో ప్రతిఘటించాలి.భగత్ సింగ్ చూపిన విప్లవ పోరాట మార్గంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం రాయలసీమ ప్యాకేజి ,కడప ఉక్కు సాధన కోసం ఉక్కుపిడికిలి బిగించి ఉద్యమిద్దాం అన్నారుఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు యస్.షాకిర్,నాయకులు రమణ,రఘు,శివ,వెంకటేష్, హేమంత్,శ్రీను,శివారెడ్డి,కోటయ్య, ఏడుకొండలు,రవి,మహేష్,పవన్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# సెకండ్ సెమిస్టర్ పుస్తకాలు సిద్ధం

విజయవాడ, నవంబర్ 3 ,రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన 2, 3 సెమిస్టర్ల పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. జగనన్న విద్యా కానుక కింద అందిస్తున్న ఈ పుస్తకాల పంపిణీకి సంబంధించిన షెడ్యూల్, మార్గదర్శకాలతో ఆయన మంగళవారం సర్క్యులర్ విడుదల చేశారు.2022?23 విద్యా సంవత్సరానికి జగనన్న విద్యా కానుక?3 కింద సెమిస్టర్?2, 3కు సంబంధించిన పాఠ్య పుస్తకాలు అక్టోబర్ 15 నుంచి 31 వరకు పూర్వపు 13 జిల్లాల గోడౌన్‌లకు సరఫరా చేసినట్లు తెలిపారు. జిల్లా బుక్ డిపో మేనేజర్లు మండల పాయింట్లకు వీటిని పంపిణీ చేసేందుకు వీలుగా షెడ్యూల్‌ను కూడా సిద్ధం చేస్తున్నారు.సెమిస్టర్?1 పాఠ్యపుస్తకాల సరఫరాలో కొన్ని లోపాలు తలెత్తాయి. ఇప్పుడు అటువంటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లాల అధికారులకు కమిషనర్ సూచించారు. అన్ని జిల్లాల బుక్ డిపోల మేనేజర్లు సెమిస్టర్?2, 3 పాఠ్యపుస్తకాల అన్ని టైటిళ్లను ఒకే షెడ్యూల్‌లో అందించాలి. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు సెమిస్టర్?2, 3ల అన్ని పాఠ్యపుస్తకాలను తమ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సరఫరా చేయాలి.ప్రతి టైటిల్ బుక్ ప్రతి విద్యార్థికి చేరేలా చూసుకోవాలి. ప్రధానోపాధ్యాయులు అందరూ తమ స్కూలులో ప్రస్తుత నమోదు ప్రకారం మండల పాయింట్ల నుంచి అన్ని పాఠ్యపుస్తకాల శీర్షికలను తీసుకోవాలి. ఏ పాఠశాలలో అయినా ఆంగ్ల మాధ్యమంలో నమోదు పెరిగి, తెలుగు మాధ్యమంలో తగ్గితే మండల విద్యాధికారి ద్విభాషా పాఠ్యపుస్తకాలను ఆంగ్ల మాధ్యమం విద్యార్థుల కోసం సరఫరా చేయాలి.ఇంకా, మండలాల్లో చేరికలు పెరిగి ఏదైనా కొరత ఏర్పడితే మండల విద్యాధికారి సంబంధిత పత్రాలతో జిల్లా విద్యాధికారికి, జిల్లా బుక్ డిపో మేనేజర్‌కు తెలియజేసి అవసరమైన శీర్షికలను పొందాలి. ఉర్దూ, తమిళం, కన్నడ, ఒడియా మాధ్యమాల పాఠ్యపుస్తకాలు, సంస్కృతం పాఠ్యపుస్తకాలు కూడా ప్రింట్ అయి జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్లకు సరఫరా అయ్యాయి. జిల్లా విద్యాధికారి, జిల్లా బుక్ డిపో మేనేజర్ ఈ పుస్తకాలను అవసరమైన పాఠశాలలకు సరఫరా చేయాలి.సెమిస్టర్?2, 3ల పాఠ్యపుస్తకాలు మొత్తం నవంబర్ 10వ తేదీలోపు పంపిణీ చేయాలి. ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా విద్యాధికారులు, జిల్లా బుక్‌డిపో మేనేజర్లు పాఠ్యపుస్తకాల పంపిణీని పర్యవేక్షించాలి. ఏదైనా మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తిస్తే విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని కమిషనర్ స్పష్టం చేశారు.

# పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో రంగు మారిన గుడ్లు



చెన్నూరు చెన్నూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలకు ఏజెన్సీల ద్వారా అందించే గుడ్లు రంగు మారడం కుళ్ళిపోవడం తో

### ఏజెన్సీల సమన్వయ లోపమే కారణం

పాఠశాలల్లో విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు ఇవ్వకుండా ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు నిలుపుదల చేశారు. గత మంగళవారం చెన్నూరు మండలంలోని అన్ని పాఠశాలలకు అంగన్వాడి కేంద్రాలకు ఏజెన్సీ ద్వారా గుడ్లు సరఫరా చేశారు. కోడిగుడ్లను వంట ఏజెన్సీ వారు ఉడకపెట్టగా గుడ్డు పైపర విప్పి చూడగా నల్లగా రంగు మారినట్లు కనిపించాయి. మరికొన్ని గుడ్లు సగానికి ఉడికి చెడిపోయి ఉన్నాయి. పిల్లలకు ఇవ్వకుండా వంట ఏజెన్సీ వారు నిలుపుదల చేశారు. చెన్నూరు మండలంలో చెన్నూరు ఉప్పరపల్లి రాచనాయపల్లి గుర్రంపాడు ప్రాంతాల్లోని పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు వంట ఏజెన్సీ వారు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ వారికి అలాగే ఐసిడిఎస్ అధికారులకు మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు ఏ మాత్రం పట్టించుకోలేదు గుడ్లు సరఫరాలో నాణ్యత లోపించడం చెడిపోవడం విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టికి వెళ్లడంతో వారు ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలును నిలదీస్తున్నారు. రెండు రోజులుగా పాఠశాలల్లో విద్యార్థులు చిన్నారులకు అనారోగ్యం పాలవుతారన్న ఆందోళనలో తల్లిదండ్రులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందిస్తామని ఒక పక్క ప్రకటిస్తుంటే పౌష్టికాహారంలో ఒకటైన గుడ్లల్లో నల్లగా మారడం చెడిపోవడం జరుగుతున్నది. ఇంత జరుగుతున్నా ఐసిడిఎస్ అధికారులు కానీ మండల విద్యాశాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు.

# అనకాపల్లి జిల్లాలో చిరుత సంచారం

అనకాపల్లి గత నాలుగు నెలల్లో బెంగాల్ టైగర్ అనకాపల్లి జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల్లో సంచరిస్తూ పశువుల పై దాడి చేసి చంపిన సంఘటన మరువకముందే అనకాపల్లి జిల్లా దిబ్బపాలెం గ్రామంలో లేక దూడపై జరిగిన చిరుత దాడితో జిల్లా ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు, గడిచిన నాలుగు నెలల కాలంలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లో గుర్తించిన పెద్దపులి అధికారులు పట్టుకునేందుకు విశ్వ ప్రయత్నం చేశారు పెద్దపులి కోసం ఏర్పాటుచేసిన బోనులను తప్పించుకొని అనకాపల్లి జిల్లాలోకి ప్రవేశించింది గ్రామాలలో సంచరిస్తూ ఆకలి తీర్చుకునేందుకు పశువులను మట్టు పెట్టేది, పులిని పట్టుకునేందుకు అనేక రకాలుగా ప్రయత్నించిన అటవీశాఖ అధికారులు బెంగళూరు నుంచి ఒక ప్రత్యేక బృందాన్ని రప్పించారు పులిని కనిపెట్టేందుకు అత్యాధునిక టెక్నాలజీ కలిగిన డ్రోన్లు ఉపయోగించారు. అయినప్పటికీ ఫలితాన్ని ఇవ్వలేకపోయింది పులి కసింకోట మండలం అనకాపల్లి మీదుగా సబ్బవరం కోటపాడు ఎస్ కోట మీదగా విజయనగరం జిల్లా అడివి ప్రాంతానికి చేరుకుంది పులిని పట్టుకుందామన్న ప్రయత్నంలో విసిగిపోయిన ఫారెస్ట్ అధికారులు విజయనగరం జిల్లా ప్రాంతం నుండి ఒరిస్సా వైపుకు వెళ్ళిపోయిందని ఊపిరి పీల్చుకున్నారు పులి పశువులను వధించిన సమాచారాన్ని బట్టి పులి సంచారాన్ని గుర్తిస్తూ ఎక్కడికక్కడ పశుకలాపారాలని ఏర్పాటు చేసి పులికి ఎర్రగా వేసేవారు అయినప్పటికీ పులి ఎక్కడ కూడా బోనుకు చిక్కకుండా తప్పించుకు తిరిగేది. అనకాపల్లి జిల్లా నుండి ప్రయాణిస్తూ ఒరిస్సా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లిపోయిందని ఊపిరి తీసుకుంటున్న సమయంలో అనకాపల్లి జిల్లాలోని చిరుత దాడి మరోసారి కలకలం రేపింది.

# ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు

విశాఖపట్నం ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఏర్పా ట్లను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. . పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తోంది. ఎప్పటికప్పుడు ఏర్పాట్లను దగ్గరుండి ఎంపీ విజయసాయి రెడ్డి పరిశీలిస్తున్నారు.ఈ నెల 11, 12 తేదీల్లో నరేంద్ర మోదీ విశాఖపట్నంలో పర్యటించి..ఏడు అభివృద్ధి కార్యక్రమా లకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేస్తారని విజయసాయి రెడ్డి చెప్పారు. ఆ కార్యక్రమాల తరువాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో మాట్లాడనున్నారని ఎంపీ వెల్లడించా రు.ప్రధాని బహిరంగ సభ, ప్రారంభో త్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు పీఎంఓ ఖరారు చేయగా రాష్ట్ర ప్రభు త్వం నిర్వహణ బాధ్యతలు చేపడు తోంది అన్నారు. అయితే ఇది రాజకీయ పార్టీలకు సంబందించిన కార్య క్రమం కాదని, పూర్తిగా రాష్ట్ర ప్రభు త్వం నిర్వహిస్తోన్న కార్యక్రమ మని అన్నారు.

# జాతీయ రహదారిపై టీడీపీ ధర్నా

ఏలూరు ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పై టిడిపి శ్రేణులు ధర్నా కు దిగాయి. అయ్యన్నపాత్రుడు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గ ఇన్ఛార్జి బడేటి చంటి డిమాండ్ చేసారు. పోలీసులు టిడిపి శ్రేణుల ధర్నా భగ్నం చేసి జాతీయ రహదారి పై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# సౌత్ మోపూరు జూనియర్ కళాశాలలో నాడు నేడు పనులకు శ్రీకారం



.నెల్లూరు (నవంబర్ 3 గురువారం). రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలోని జూనియర్ కాలేజీలో నాడు - నేడు పథకం క్రింద 31.25 లక్షల రూపాయల వ్యయంతో మౌలిక సదుపాయాల పనులకు రూరల్ ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ మరియు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ లేనివిధంగా విద్యా వ్యవస్థలు అనేక మార్పులు తీసుకువచ్చిన ఘనత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు జగురుతున్నాయని తెలియజేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో గత 3 సంవత్సరాలలో అనేక అభివృద్ధి పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు.వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సౌత్ మోపూరు గ్రామంలో ఇప్పటివరకు 15 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ఇంకా మిగిలియున్న పనులకు త్వరలో పూర్తిచేస్తాం అన్ని భరోసా ఇచ్చారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి, నెల్లూరు రూరల్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్న రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రజలందరి అశీసులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.పై కార్యక్రమంలో అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, సౌత్ మోపూరు సర్పంచ్, ఎంపిటిసి, కో ఆప్షన్ సభ్యులు అల్లాబక్షు, వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలను తగ్గించాలి

### జిల్లా కార్యదర్శి తస్లీమ్

కడప కమర్షియల్ గ్యాస్ తగ్గించిన విధంగా, గృహ వినియోగ దారులకు కూడా గ్యాస్ ధరలను తగ్గించాలని, రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తస్లీమ్ అన్నారు.కడప నగరంలోని 35 వ డివిజన్ (నకాశ్ ప్రాంతం)రిజ్వాన్ మసీదు వీధి నందు మహిళలతో కలిసి వాయుబండను ఎత్తుకొని నిరసన తెలియజేశారు. అనంతరం మిడియా విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండలకు రెక్కలు తొడిగిందని, అందుచేత సామాన్య ప్రజలకు అత్యంత ఎత్తులో గ్యాస్ ధరలు ఉన్నాయని, గ్యాస్ ముట్టుకుంటేనే మంటలు వచ్చేలా, ధరలు మండుతున్నాయని ఆమె అన్నారు.మహిళ లందరికి ఉచితంగా వంటి గ్యాస్ ను అలవాటు చేసి, అందరినుండి జలగలు రక్తాన్ని పీల్చినట్టు, ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారని ఆమె అన్నారు. ఒకే రకమైన గ్యాస్ ను తక్కువ సంఖ్య ఉన్న వ్యాపార సముదాయాల కు తగ్గించి, మొత్తానికి ఏదో తగ్గించినట్టు చూపడం, మీ ప్రచారానికి గొప్పలకు ఉపయోగపడుతుందని, పేదలు మధ్యతరగతి ప్రజలు కుటుంబ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను కూడా తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మహిళాసంఘంనాయకురాలు,మబుఛాన్, మల్లిక, రేష్మా, ఫర్జానా, తదితరులు పాల్గొన్నారు



# ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేశక్తిని కలిగి ఉండాలి..

వెంకటగిరి (నవంబర్3వ తేదీన గురువారం) తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని కే ఉపర్పల్లి గ్రామానికి చెందిన కోలా వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు వెంకటగిరి మండల జడ్పిటిసి నుండి సొంత గ్రామానికి వస్తున్న రేణిగుంట దగ్గర మర్రిగుంట మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కిరణ్ కుమార్ వెంకటగిరి మండలం అభివృద్ధి కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన మండల కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ ఏదో ఒక కష్టాల పడి ఉద్యోగాలు సాధించమని మనమంతా ప్రజలకు సేవ చేసే దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పేదలు, పేద రైతులు పడే కష్టాలను వారికి మనం ఏ విధంగా పోతు పథకాలను చేరవేగలము వారికి సేవ చేయగలము అధికారులకు తెలియజేశారు. అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పని చేయగలిగితే విజయాన్ని సాధించగలమని ఆయన అనుభవంలో జరిగిన కొన్ని విషయాలను

### ఆర్డీవోకోలాకి సంతాపం తెలిపిన ఆర్డీవో

అధికారులు తెలియజేసి వారు కూడా అలాగే దాన్ని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను కలిగి ఉండాలని ప్రజలకు వారి సమస్యలను విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను వారికి చేరవేయగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనూజ రెడ్డి ఎంపీడీవో కోటేశ్వరావు, ఎం ఆర్ ఓ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి నాగార్జునసాగర్ అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టు హేయమైన చర్య

చెన్నూరు నవంబర్.3.మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని సిఐడి పోలీసులు అరెస్ట్ చట్ట విరుద్ధమని చెన్నూరు ఐటీడీపీ ఛాంపియన్ యమల మణికంత తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా చెన్నూరు లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ మునిసిపల్ శాఖకు సంబంధించిన ప్రహరీ గోడకు సిఐడి కి సంబంధం ఏంటి,ఇది ముమ్మాటికి జగన్ రెడ్డి కక్ష సాధింపు,రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సిఐడి ని అడ్డం పెట్టుకొని టిడిపి నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు.సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న ఐటీడీపీ, టిడిపి నేతలు, కార్యకర్తలపైనే అక్రమ కేసులు పెట్టే పనిలో సిఐడి అధికారులు పనిచేయడం దుర్మార్గం జగన్ రెడ్డి ప్రభుత్వానికి తొత్తుల వ్యవహరిస్తు అక్రమ కేసులు పెడుతున్న సిఐడి పోలీసుల విధానాలను ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించి ఖండించాలి,ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలపై జగన్ రెడ్డి సాధిస్తున్న కక్ష సాధింపుకు త్వరలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు



# అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలి... టిడిపి



తుగ్గలి: రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలని తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసనను వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు మరియు పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాంబాబు ఆదేశాల మేరకు గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని తహసిల్దార్ కార్యాలయం ముందు తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, చింతకాయల విజయ్ ల అక్రమ అరెస్టులకు నిరసనగా తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు స్వస్తి పలకాలని తుగ్గలి మండల తహసిల్దార్ రవి కు తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు తహాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, రైతు సంఘం తాలూకా ఉపాధ్యక్షులు సంఘాల బాలన్న, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, చక్రపాణి, చిన్న జొన్నగిరి నాగరాజు, ఏకాంత తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనూష మృతిపై మహిళా కమిషన్ తో విచారణ జరపాలి




బద్వేలు బద్వేలు పట్టణ కమిటి ఆధ్వర్యంలో గురువారం సంఘ కార్యాలయం నందు కోడూరు మండలం మరాటి పల్లి గ్రామం లోని ఒక రైతు కూతురు అనూషాను అత్యాచార ఘటనపై అనూష కుటుంబానికి న్యాయం జరగాలని అనూష కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని అనుషా కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా కింద కల్పించాలని ఐద్వా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు మేడా గౌతమి, పట్టణ అధ్యక్షురాలు గంప అనంతమ్మ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, మహిళల పట్ల రాక్షసులుగా ప్రవర్తిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అంటున్నారు తప్ప మహిళలకు ఎక్కడ కూడా ప్రథమ స్థానం కల్పించడం లేదన్నారు, ఇలాంటి

## అనూష కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. ఐద్వా సంఘం డిమాండ్.

అభద్రతతో మహిళలు జీవనం చేసుకుంటున్నారని, మహిళలు వంటింటికే పరిమితం కాదని ప్రభుత్వాలు అంటున్నాయి. కానీ ఈరోజు మహిళలు నడిరోడ్డు పైన తిరిగే హక్కు కూడా లేదన్నారు ,అందుకే ఈరోజు చూస్తే బి. కోడూరు మండలం మరాఠీ పల్లె గ్రామంలోని ఒక రైతు కుటుంబానికి చెందిన అనూష బద్వేల్ నందు డిగ్రీ చదువుకుంటూ ఉన్న తరుణంలో కాలేజ్ నుండి ఇంటికి తిరిగి వచ్చే సమయంలో మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి తీసుకెళ్లినాడని వార్త రావడం ఆమె చనిపోవడం ఈ ఉదంతమంతా మహిళలకు తీవ్రమైనటువంటి ఘటనాగా భావిస్తున్నామని ఇలాంటి దుర్ఘటనలు జరగకూడదని వెంటనే మహిళా కమిషన్ మరాఠీ పల్లె కొచ్చి విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐద్వాసంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకురాళ్లు పి. మోక్షమ్మ, బాలమ్మ, సిద్ధమ్మ, ఫాతిమా, ఆదిలక్ష్మి, దేవమ్మ, సీఐటీయూ పట్టణ నాయకులు డి. హరి, జి. శ్రీనివాసులు, రాజా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టు హేయమైన చర్య

## బద్వేల్ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంగళరెడ్డి

బద్వేలు ..మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని సిఐడి పోలీసులు అరెస్ట్ చట్ట విరుద్ధమని బద్వేల్ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన



బద్వేలు లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ మునిసిపల్ శాఖకు సంబంధించిన ప్రహరీ గోడకు సిఐడి కి సంబంధం ఏంటి, ఇది ముమ్మాటికి జగన్ రెడ్డి కక్ష సాధింపు, రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సిఐడి ని అడ్డం పెట్టుకొని టిడిపి నేతలను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న ఐటీడీపీ, టిడిపి నేతలు, కార్యకర్తలపైనే అక్రమ కేసులు పెట్టే పనిలో సిఐడి అధికారులు పనిచేయడం దుర్మార్గం జగన్ రెడ్డి ప్రభుత్వానికి తొత్తుల వ్యవహరిస్తు అక్రమ కేసులు పెడుతున్న సిఐడి పోలీసుల విధానాలను ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించి ఖండించాలి, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలపై జగన్ రెడ్డి సాధిస్తున్న కక్ష సాధింపుకు త్వరలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది..

## -- టిడిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి.



నంద్యాల :- రాష్ట్రంలో అర్ధరాత్రి అరాచక పాలన వైసిపి ప్రభుత్వం కొనసాగిస్తున్నదని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా సీఎం జగన్ చేస్తున్నాడని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ సీనియర్ టిడిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ . మాజీ మంత్రి సీనియర్ టిడిపి నాయకుడు అయ్యన్నపాత్రుడు మరియు ఆయన కుమారుడైన రాజేష్ ను రాష్ట్ర సిఐడి పోలీసులు అర్ధరాత్రి ఇంటి పై దాడి చేసి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో వైసిపి పాలన అరాచకాలకు అక్రమ అరెస్టులకు అడ్డగా మార్చుకున్నారని విమర్శించారు. ఈ అరాచకాలతో వైసిపి ప్రభుత్వానికి అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలన తుగ్లక్ పాలనగా తలపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం తీరు రాష్ట్ర ప్రజలకు విసుగు పుట్టిస్తున్నదని 2024 లో జరిగే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టు హేయమైన చర్య అని విమర్శించారు. .

# ఎమ్మెల్సీ చల్లా. భగీరథ్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన సిపిఐ జిల్లా సమితి.

నంద్యాల వైసీపీ శాసన మండలి సభ్యుడు చల్లా భగీరథ్ రెడ్డి అనారోగ్యతో మృతి చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి తమ సంతాపం వ్యక్తం చేశారు . సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్. ఒక ప్రకటనలో మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం లోని అవుకు గ్రామంలో ప్రముఖ రాజకీయ నాయకులు.

# శానిటేషన్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

## వెంకట దాస్ అసిస్టెంట్ కమిషనర్

నంద్యాల్ :- శానిటేషన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. గురువారం నాడు ఉదయం ఆయన గిరినాథ్ సెంటర్ 15 వార్డు లో శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. ఎమాత్రం పనులపట్ల అశ్రద్ధ చూపొద్దని సిబ్బంది కి తెలిపారు.



# ధనుష్ కూడా ఆ ఇద్దరిలా షాకివ్వడం లేదుగా?

మునుపెన్నడూ లేని విధంగా తమిళ హీరోలు టాలీవుడ్ పై ప్రత్యేక దృష్టిని పెట్టిన విషయం తెలిసిందే. మన హీరోలంతా పాన్ ఇండియా సినిమాల వైపు పరుగులు తీస్తుంటే తమిళ హీరోలు మాత్రం టాలీవుడ్ మార్కెట్ పై కన్నేశారు. తమిళంతో పాటు తెలుగులోనూ పాగా వేయాలని ఇక్కడి డైరెక్టర్లతో సినిమా చేయడం మొదలు పెట్టారు. ఇందు కోసం ముగ్గురు తమిళ స్టార్స్ ముందుకొచ్చిన విషయం తెలిసిందే. స్టార్ హీరో విజయ్ టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి డైరెక్షన్ లో ఓ మూవీని చేస్తున్నాడు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ మూవీ తమిళంలో 'వారీసు'గా తెలుగులో 'వారసుడు'గా



రూపొందుతోంది. సినిమా ప్రారంభం నుంచి ఇది బైలింగ్వల్ మూవీ అంటూ ప్రాజెక్ట్ అవుతూ వస్తోంది. దీంతో కోలీవుడ్ స్టార్ విజయ్ ఈ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారంటూ వరుస కథనాలు వినిపించాయి. అయితే ఇటీవల టాలీవుడ్ లో షూటింగ్ ల బంద్ జరిగిన నేపథ్యంలో ఈ మూవీ అసలు బైలింగ్వల్ కాదనే విషయం బయటికొచ్చింది. ఇది కంప్లీట్ తమిళ సినిమా. తెలుగులో 'వారసుడు'గా డబ్బింగ్ చేయబోతున్నామంటూ నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇవ్వడంతో అంతా అవాక్కయ్యారు. ఇక విజయ్ తరువాత మరో స్టార్ హీరో శివ కార్తికేయన్ 'ప్రిన్స్' పేరుతో 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కె.వి దర్శకత్వంలో సునీల్ నారంగ్ డి. సురేష్ బాబు పుస్కూర్ రామ్మోహన్ రావు ఓ బైలింగ్వల్ మూవీకి శ్రీకారం చుట్టారు. ముందు నుంచి ఈ సినిమాకు కూడా ఇదే ప్రచారం జరిగింది. కానీ రీసెంట్ గా విడుదలైన ఈ మూవీని గమనిస్తే ఇది తమిళ సినిమా అని తెలుగులో డబ్బింగ్ చేశారని తెలిసింది. తెలుగు దర్శకుడు తెలుగు మేకర్స్ కలిసి చేసిన రెండు సినిమాలు బైలింగ్వల్ మూవీస్ కాదని తేలడం.. రీసెంట్ గా విడుదలైన 'ప్రిన్స్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోవడంతో ఇప్పుడు అందరి దృష్టి ధనుష్ హీరోగా నటిస్తున్న 'సార్' మూవీపై పడింది. ఈ మూవీని తెలుగు మేకర్స్ సితార ఎంటర్ టైన్ మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ అధినేత సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ మూవీ బైలింగ్వల్ మూవీనా లేక విజయ్ వారీసు శివ కార్తికేయన్ 'ప్రిన్స్' తరహాలో తమిళ సినిమానా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమిళంలో 'వాతీ'గా తెలుగులో 'సార్'గా రూపొందుతున్న ఈ మూవీ టీజర్ ఇటీవలే విడుదలైంది. మంచి టాక్ ని సొంతం చేసుకుంది. కానీ ఇది బైలింగ్వల్ మూవీనా లేక తమిళ సినిమానా? అన్నది ఇంకా క్లారిటీ రాలేదు. బైలింగ్వల్ అయితే తొలి సారి ధనుష్ తెలుగులో సాహసం చేయబోతున్నాడన్నమాట. అదే బైలింగ్వల్ కాదంటే తెలుగు నేటివిటీకి అనుగుణంగా ఈ మూవీ కూడా ఆకట్టుకోవడం కష్టమనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. ఇదిలా వుంటే ధనుష్ 'గ్రహణం' ఫేమ్ మిలింద్ రావు డైరెక్షన్ లో ఓ భారీ మూవీ చేయబోతున్నాడు. ప్రస్తుతం 'సార్'తో పాటు 'కెప్టెన్ మిల్లర్'మూవీలో నటిస్తున్న ధనుష్ ఈ మూవీ తరువాత మిలింద్ రావు ప్రాజెక్ట్ లో నటించడానికి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది.

# యంగ్ హీరో ఇక ఓటీటీతో సరిపెట్టుకోవాల్సిందేనా?



'ఉయ్యాలా జంపాలా' సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు రాజ్ తరుణ్. దర్శకత్వ శాఖలో పనిచేయడానికి ఇండస్ట్రీలోకి ప్రవేశించిన రాజ్ తరుణ్ అనుకోకుండానే హీరో అయిపోయాడు. మలి ప్రయత్నంలోనే 'సినిమా చూపిస్తా మావా'తో బ్లాక్ బస్టర్ ని దక్కించుకుని ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించాడు. కానీ 'కుమారి 21 ఎఫ్' తరువాత నుంచి మనోడి సుడి అడ్డం తిరగడం మొదలు పెట్టింది. కిట్టు వున్నాడు జాగ్రత్త వరకు రాజ్ తరుణ్ కెరీర్ సాఫీగానే సాగినా ఆ తరువాత నుంచి ఫ్లాపులతో సతమతమవడం మొదలైంది. లవర్ ఇద్దరి లోకం ఒకటే పవర్ ప్లే అన్నపూర్ణ స్టూడియోస్ పై నిర్మించిన 'అనుభవించు రాజా' ఈ ఏడాది చేసిన స్టాండప్ కామెడీ నేపథ్యంలో రూపొందిన 'స్టాండప్ రాహుల్' రాజ్ తరుణ్ కు బ్యాక్ టు బ్యాక్ పరాజయాల్ని అందించాయి. దీంతో మార్కెట్ బాగా తగ్గిపోయిన రాజ్ తరుణ్ ఇప్పుడు ఓటీటీ బాట పడుతున్నాడు. తన నటించిన ఎలాంటి సినిమా అయినా థియేటర్లలో రిలీజ్ అవుతూ వుండేది. కానీ పరిస్థితి మారింది. రాజ్ తరుణ్ మార్కెట్ స్థాయి పడిపోవడంతో రాజ్ తరుణ్ డిజిటల్ వరల్డ్ లోకి ఎంటరవుతున్నాడు. వెబ్ సిరీస్ ల బాట పడుతున్నాడు. తను నటించిన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'ఆహా నా పెళ్లంట'. రాజేంద్ర ప్రసాద్ కెరీర్ ని మలుపు తిప్పిన సినిమా టైటిల్ తో రాజ్ తరుణ్ తొలి వెబ్ డ్రామాకు శ్రీకారం చుదుతూ ఓటీటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు. శివానీ రాజశేఖర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ కు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. ఆమని హర్షవర్ధన్ కీలక పాత్రల్లో నటించిన ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. దీనితో అయినా రాజ్ తరుణ్ కెరీర్ కొత్త మలుపులు తిరుగుతుందో తెలియాలంటే ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ వరకు వేచి చూడాల్సిందే. ఇప్పటికే చాలా మంది యంగ్ హీరోలు ఓటీటీ బాట పడుతున్నారు. సుశాంత్ ఇటీవల 'మా నీళ్ల ట్యాంక్' అంటూ తొలి వెబ్ సిరీస్ లో నటించిన విషయం తెలిసిందే.

# ఆమె ఎంట్రీకై ఎదురుచూస్తున్న బాలీవుడ్..!

బాలీవుడ్ లో మరో స్టార్ తనయ తెరంగేట్రానికి రంగం సిద్ధమైంది. బాలీవుడ్ క్రేజీ జోడీ అజయ్ దేవగన్ కాజోల్ ల గారాల పట్టి నైసా దేవగన్ తెరంగేట్రానికి రెడీ అంటుంది. అమెరికాలో స్టడీ పూర్తి చేసిన ఈ అమ్మడు వెండితెరకు పరిచయమయ్యేందుకు ఆసక్తిగా ఉంది. ఇప్పటికే బాలీవుడ్ ఈవెంట్స్ ఎక్కడ జరిగినా సరే తన ప్రెజెన్స్ తో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న నైసా సినిమాల్లోకి రాకముందే తన గ్లామర్ తో ఆడియన్స్ దృష్టిని ఆకర్షిస్తుంది. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వకముందే సినీ కల్చర్ అలవర్చుకుంటున్న అమ్మడు త్వరలోనే తన తొలి సినిమా ఎనౌన్స్ చేయబోతుందని తెలుస్తుంది.




ఇప్పటికే కాజోల్ కూతురు కోసం కథలను వింటుందట. హీరో అయినా హీరోయిన్స్ అయినా కెరియర్ లో తొలి సినిమా చాలా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. అదికూడా బ్యాక్ గ్రౌండ్ ఉండి.. స్టార్స్ ఫ్యామిలీ నుంచి వస్తున్న హీరోయిన్స్ మీద ఇంకాస్త ఎక్కువ ఫోకస్ ఉంటుంది. అందుకే నైసా కోసం కథ వేట కొనసాగిస్తున్నారట. ఓ పక్క అజయ్ దేవగన్ హీరోగా సినిమాలు చేస్తూనే ఉన్నారు. కాజోల్ మాత్రం కూతురు కోసం అద్భుతమైన కథ కావాలని అంటుందట. ఇప్పటికే కాజోల్ నైసా కోసం పదుల సంఖ్యల్లో కథలు విన్నట్టు తెలుస్తుంది. వాటిలో ది బెస్ట్ అనిపించుకున్న కథలను సెలెక్ట్ చేసే పనిలో ఉందట. తనయురాలి సినిమా కోసం కాజోల్ తాపత్రయం చూసి అందరు షాక్ అవుతున్నారట.. బాలీవుడ్ లో ఇప్పటికే స్టార్ తనయులు చాలామంది ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నారు. ఇప్పుడు నైసా కూడా అదే దారిలో తన సత్తా చాటాలని చూస్తుంది. జాన్వి అనన్యా పాండే సారా అలి ఖాన్ తరహాలో నైసా కూడా బాలీవుడ్ సినిమాల్లో రాణించాలని చూస్తుంది. ఇప్పటికే బాలీవుడ్ ఈవెంట్స్ లో తన గ్లామర్ అప్పీల్ తో వార్తల్లో నిలుస్తున్న నైసా సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చాక మరింత రెచ్చిపోతుందని చెప్పొచ్చు. స్టార్ తనయగా తన మీద ప్రెజర్ ఉన్నా సరే తన టాలెంట్ తో అందరిని మెప్పించేందుకు రెడీ అంటుంది నైసా. రీసెంట్ గా దివాళి బాష్ లో కూడా నైసా తన లుక్స్ తో ముంబై మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇవ్వకముందే ఈ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న నైసా ఎంట్రీ ఇచ్చాక మరింత ఫాలోయింగ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంది.

# బ్యాటర్ కంటే ముందుగానే.. గేమ్ ఛేంజర్ నువ్వే! అతడికి హ్యాట్సాఫ్



టీ20 ప్రపంచకప్-2022 టోర్నీలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌కు ముందు తీవ్ర విమర్శలు..మొదటి మూడు మ్యాచ్‌లలో సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం.. తుది జట్టు నుంచి తప్పించాలంటూ ట్రోలింగ్.. వాటన్నింటికీ బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు టీమిండియా ఓపెనర్ కేఎల్ రాహుల్. సూపర్-12లో భాగంగా అడిలైడ్‌లో బుధవారం బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. జట్టు యాజమాన్యం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ 32 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సుల సాయంతో50 పరుగులు చేశాడు ఈ కర్ణాటక బ్యాటర్. తద్వారా టీమిండియా భారీ స్కోరు నమోదు చేయడంలో తన వంతు పాత్ర పోషించాడు. కోలుకోలేని దెబ్బ కొట్టాడుబ్యాటర్‌గా ఇలా అర్ధ శతకంతో మెరిసిన రాహుల్.. బంగ్లాదేశ్‌ను కట్టడి చేయడంలోనూ కీలక పాత్ర పోషించాడనే చెప్పుకోవాలి. సమయస్ఫూర్తితో వ్యవహరించి బంగ్లా ఓపెనర్ లిటన్ దాస్‌ను రనౌట్ చేయడం ద్వారా షకీబ్ బృందాన్ని కోలుకోలేని దెబ్బకొట్టాడు. నిజానికి లిటన్ దాస్ పెవిలియన్ చేరిన తర్వాత మ్యాచ్ స్వరూపం పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. వర్షం కారణంగా మ్యాచ్ డక్‌వర్త్ లూయిస్ మెథడ్‌లోకి వెళ్లే సమయానికి లిటన్ 27 బంతుల్లోనే 7 ఫోర్లు, 3 సిక్సర్లు బాది 60 పరుగులతో జోరు మీదున్నాడు. ఎనిమిదో ఓవర్‌లో అశ్విన్.. షాంటోకు బంతిని సంధించాడు. డీప్ మిడ్ వికెట్ దిశగా బంతిని బాదిన షాంటో.. లిటన్ దాస్‌తో కలిసి ఒక పరుగు పూర్తి చేసుకున్నాడు. రెండో రన్ కూడా తీసేందుకు ఫిక్సయిపోగా. లిటన్ దాస్ నెమ్మదిగా కదిలాడు. కొంపముంచిన రనౌట్‌అదే బంగ్లాదేశ్ కొంపముంచింది. డీప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రాహుల్ డైరెక్ట్‌గా వికెట్లకు బంతిని త్రో చేశాడు. నేల మీద వేగంగా దూసుకువచ్చిన బంతి లిటన్ దాస్ డైవ్ చేసే లోపే బెయిల్స్‌ను పడగొట్టింది. దీంతో లిటన్ దాస్ నిరాశలో కూరుకుపోగా టీమిండియాలో సంబరాలు మొదలయ్యాయి. ఇక ఫామ్‌లో ఉన్న లిటన్ దాస్ పెవిలియన్ చేరిన తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. ఆఖరి బంతి వరకు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన 5 పరుగుల తేడాతో గెలుపొంది సెమీస్ బెర్తును దాదాపుగా ఖాయం చేసుకుంది. అతడికి హ్యాట్సాఫ్ అన్న టీమిండియా దిగ్గజంఈ నేపథ్యంలో కేఎల్ రాహుల్ మీద ప్రశంసల జల్లు కురుస్తోంది. లిటన్ దాస్ రనౌట్ రాహుల్ ప్రెజెన్స్ ఆఫ్ మైండ్‌కు అద్దం పట్టిందంటూ టీమిండియా దిగ్గజం సునిల్ గావస్కర్ కొనియాడాడు. బంగ్లాతో మ్యాచ్‌లో ఇదో మ్యాజికల్ మూమెంట్ అని హర్షం వ్యక్తం చేశాడు. వికెట్లను హిట్ చేయాలని చూడకుండా.. బంతిని త్రో చేసి రాహుల్ తెలివైన పని చేశాడని ప్రశంసించాడు. ఇక రాహుల్ ఫ్యాన్స్ అయితే అతడి ప్రదర్శనతో ఫుల్ ఖుషీ అవుతున్నారు. బ్యాట్‌తో రాణించాడు. ప్రత్యర్థి జట్టులో కీలక బ్యాటర్‌ను రనౌట్ చేసి జట్టును గెలిపించడంలో కీలకంగా మారాడు. నువ్వు నిజంగా గేమ్ ఛేంజర్ భాయ్" అంటూ సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేస్తున్నారు. ఈ రనౌట్‌కు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ సంతోషాన్ని పంచుకుంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190